12-01-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - చదువు మరియు దైవీ నడవడికల (క్యారెక్టర్) రిజిస్టర్ పెట్టుకోండి, నా ద్వారా ఏ తప్పూ జరగలేదు కదా అని రోజూ చెక్ చేసుకోండి. "

ప్రశ్న :- పిల్లలైన మీరు ఎటువంటి పురుషార్థముతో రాజ్య తిలకాన్ని ప్రాప్తి చేసుకోగలరు?

జవాబు :- 1. సదా ఆజ్ఞాకారిగా ఉండే పురుషార్థము చేయండి. సంగమయుగంలో ఆజ్ఞాకారి అనే టీకా వేయించుకుంటే రాజ్య తిలకం లభిస్తుంది. కృతఘ్నులు (నమ్మకద్రోహులు) అనగా ఆజ్ఞను పాటించనివారు రాజ్య తిలకాన్ని ప్రాప్తి చేసుకోలేరు. 2. సర్జన్ వద్ద ఏ జబ్బూ దాచకండి. దాచితే పదవి తక్కువైపోతుంది. బాబా వలె ప్రేమ సాగరులుగా అయినట్లయితే రాజ్య తిలకం లభిస్తుంది.

ఓంశాంతి. ఆత్మిక తండ్రి ఆత్మిక పిల్లలకు అర్థం చేయిస్తున్నారు, చదువు అంటే తెలివి. ఈ చదువు చాలా సహజమైనది, ఉన్నతమైనది, ఉన్నతమైన పదవినిచ్చేదని పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు. ఈ చదువును మేము విశ్వానికి యజమానులుగా అయ్యేందుకు చదువుకుంటున్నామని పిల్లలైన మీకు మాత్రమే తెలుసు. ఎంత ఉన్నతమైన చదువు! ఇది అదే గీతా అధ్యాయము(ఎపిసోడ్) మరియు అదే సంగమ యుగము. ఇప్పుడు పిల్లలైన మీరు మేల్కొన్నారు మిగిలినవారందరు నిద్రిస్తున్నారు. మాయా నిద్రలో నిద్రిస్తున్నారని గాయనము కూడా ఉంది. బాబా వచ్చి మిమ్ములను మేల్కొల్పారు. కేవలం ఒక్క విషయం అర్థం చేయిస్తారు - మధురమైన పిల్లలూ, ఎలాగైతే కల్పక్రితము చేశారో అలా స్మృతియాత్రా బలము ద్వారా మొత్తం విశ్వంపై రాజ్యం చేయండి. బాబా ఈ స్మృతినిప్పిస్తారు. పిల్లలు కూడా కల్ప-కల్పము మేము ఈ యోగబలముతో విశ్వానికి యజమానులుగా అయ్యాము మరియు దైవీ గుణాలు కూడా ధారణ చేశామనే స్మృతి మాకు వచ్చిందని భావిస్తున్నారు. యోగం పైనే పూర్తి గమనముంచాలి. యోగబలం ద్వారా పిల్లలైన మీలో దైవీ గుణాలు ఆటోమేటిక్‌గా వచ్చేస్తాయి. ఇది మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు పరీక్ష . యోగబలంతో మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు మీరు ఇక్కడకు వచ్చారు. మన యోగబలం ద్వారా మొత్తం విశ్వం పవిత్రంగా అవ్వాలని కూడా మీకు తెలుసు. ఒకప్పుడు పవిత్రంగా ఉండేది, ఇప్పుడు అపవిత్రంగా అయింది. మొత్తం చక్రం యొక్క రహస్యాన్ని పిల్లలైన మీరు అర్థం చేసుకున్నారు మరియు మనసులో కూడా ఉంది. ఎవరైనా కొత్తవారు కూడా ఈ విషయాలు చాలా సులభంగా అర్థం చేసుకోగలరు. మీరు పూజ్య దేవతలుగా ఉండేవారు, మళ్లీ పూజారులుగా, తమోప్రధానంగా అయ్యారని ఎవ్వరూ చెప్పలేరు కూడా. తండ్రి క్లియర్‌గా(స్పష్టంగా) తెలిపిస్తారు. అది భక్తి మార్గము, ఇది జ్ఞాన మార్గము. భక్తి గడిచిపోయింది. గడిచిపోయిన విషయాల గురించి ఆలోచించకండి.

అవి దిగజారే విషయాలు. తండ్రి ఇప్పుడు పైకి ఎక్కే విషయాలు వినిపిస్తున్నారు.మేమిప్పుడు దైవీ గుణాలు తప్పకుండా ధారణ చెయ్యాలని పిల్లలకు తెలుసు. మేము ఎంత సమయం స్మృతిలో ఉంటాము? మా ద్వారా ఏ ఏ పొరపాట్లు జరిగాయి? అని ప్రతిరోజు చార్టు వ్రాయాలి. పొరపాట్లు చేస్తే భారీగా దెబ్బలు కూడా తగుల్తాయి.ఆ చదువులో కూడా క్యారెక్టర్(నడవడికలు) చూస్తారు, ఇందులో కూడా క్యారెక్టర్ చూడటం జరుగుతుంది. తండ్రి మీ కళ్యాణం కొరకే చెప్తారు. అక్కడ కూడా చదువు మరియు నడవడికల రిజిస్టర్ ఉంచుతారు. ఇక్కడ కూడా పిల్లలు దైవీ క్యారెక్టర్‌ను తయారు చేసుకోవాలి. పొరపాట్లు జరగకుండా సంభాళించుకోవాలి. నా వలన ఏ పొరపాటు జరగలేదు కదా? అని పరిశీలించుకోవాలి. అందుకే కచేరికూడా నిర్వహిస్తారు.ఇతర ఏ స్కూలుమొదలైనవాటిలో కచేరి జరగదు. మీ మనసును ప్రశ్నించుకోవాలి. మాయ కారణంగా ఏవైనా కొన్ని అవజ్ఞలు జరుగుతూనే ఉంటాయని తండ్రి అర్థం చేయించారు. ప్రారంభంలో కూడా కచేరి జరిగేది. పిల్లలు సత్యం చెప్పేవారు. ఒకవేళ సత్యం చెప్పకపోతే పొరపాట్లు వృద్ధి చెందుతూ ఉంటాయని తండ్రి అర్థం చేయిస్తూ ఉంటారు. అంతేకాక పొరపాటుకు శిక్ష కూడా లభిస్తుంది. చేసిన పొరపాటు చెప్పకపోతే ఆజ్ఞను ధిక్కరించువారు(కృతఘ్నులు) అనే టీకా(ముద్ర) పడ్తుంది. తర్వాత రాజ్య తిలకం లభించదు. ఆజ్ఞను అంగీకరించక, నమ్మకద్రోహులుగా అయితే రాజ్య పదవిని పొందలేరు. సర్జన్ రకరకాలుగా అర్థం చేయిస్తూ ఉంటారు. సర్జన్ వద్ద ఒకవేళ జబ్బు దాచిపెడ్తే పదవి కూడా తక్కువైపోతుంది. సర్జన్‌కు చెప్తే దెబ్బలేమీ పడవు(కొట్టరు) కదా. తండ్రి కేవలం జాగ్రత్త అని హెచ్చరిస్తారు. అయినా మళ్ళీ అలాంటి పొరపాటు చేస్తే నష్టపోతారు. పదవి చాలా తగ్గిపోతుంది. అక్కడ



న్యాచురల్‌గానే దైవీ నడవడికలు ఉంటాయి. ఇక్కడ పురుషార్థం చెయ్యాలి. మాటిమాటికి ఫెయిల్ అవ్వరాదు. తండ్రి చెప్తున్నారు - పిల్లలూ, ఎక్కువ పొరపాట్లు చేయకండి. తండ్రి

చాలా ప్రేమ సాగరులు. పిల్లలు కూడా అలా అవ్వాలి. యథా తండ్రి తథా పిల్లలు. యథా రాజా-రాణి తథా ప్రజలు. బాబా అయితే రాజు  కాదు. బాబా మనలను తమ సమానంగా చేస్తారని మీకు తెలుసు. తండ్రికి ఏ మహిమ అయితే చేస్తారో అది మీదిగాకూడా అవ్వాలి. తండ్రి సమానంగా అవ్వాలి. మాయ చాలా ప్రబలంగా ఉంది. మిమ్ములను రిజిస్టర్ పెట్ట నీయదు. మాయాజాలంలో పూర్తిగా చిక్కుకొని ఉన్నారు. మాయ జైలు నుండి మీరు బయటపడలేరు. సత్యం చెప్పరు. కనుక ఆక్యురేట్ (ఖచ్చితమైన) స్మృతి చార్టు పెట్టమని తండ్రి చెప్తున్నారు. ఉదయమే లేచి తండ్రిని స్మృతి చేయండి, తండ్రినే మహిమ చెయ్యండి. బాబా! మీరు మమ్ములను విశ్వానికి యజమానులుగా చేస్తారు కనుక మేము మీమహిమ చేస్తాము. భక్తిమార్గంలో ఎంతో మహిమ చేస్తారు కాని వారికి కొద్దిగా కూడా తెలియదు. దేవతల మహిమ లేనే లేదు. బ్రహ్మణులైన మీ మహిమయే ఉంది. అందరికీ సద్గతి నిచ్చేవారు ఒక్క తండ్రియే. వారు క్రియేటర్ మరియు డైరెక్టర్ కూడా. సర్వీస్ కూడా చేస్తారు, పిల్లలకు అర్థం కూడా చేయిస్తారు. ప్రాక్టికల్‌గా(ప్రత్యక్షంగా) వినిపిస్తారు. వారు కేవలం శాస్త్రాల ద్వారా భగవానువాచ అని వింటూ ఉంటారు. గీత చదువుతూ ఉంటారు అయితే  దాని వల్ల  ఏం లభిస్తుంది? ఎంత ప్రేమగా కూర్చొని చదువుతారు! భక్తి చేస్తారు, కాని వీటి ద్వారా  ఏమవుతుందో తెలియదు! మేము మెట్లు దిగుతూనే ఉన్నామని తెలియదు. రోజురోజుకూ తమోప్రధానంగా అవ్వనే అవ్వాలి. డ్రామాలో ఇలాగే నిశ్చితమై ఉంది. ఈ మెట్ల రహస్యం తండ్రి తప్ప మరెవ్వరూ అర్థం చేయించలేరు. శివబాబాయే బ్రహ్మ ద్వారా అర్థం చేయిస్తారు. ఇతను కూడావీరి నుండి అర్థం చేసుకొని తర్వాత మీకు అర్థం చేయిస్తారు. ముఖ్యమైన గొప్ప టీచరు, గొప్ప సర్జన్ తండ్రియే.వారినే స్మృతి చేయాలి. బ్రాహ్మణీని స్మృతి చేయమని చెప్పరు. ఒక్కరి స్మృతియే  ఉంచుకోవాలి. ఎప్పుడూ ఎవ్వరితోనూ మోహం ఉంచుకోరాదు.ఒక్క తండ్రి నుండే శిక్షణతీసుకోవాలి.నిర్మోహులుగా కూడా అవ్వాలి. ఇందులో చాలా శ్రమ చెయ్యాలి. మొత్తం పాత ప్రపంచంతో వైరాగ్య ముండాలి.ఇది సమాప్తమయ్యే ఉంది. దీనిపై ప్రేమ గాని, అసక్తి గాని ఏమాత్రంఉండరాదు. ఎంత పెద్ద - పెద్ద ఇళ్ళు మొదలైనవి నిర్మిస్తూ ఉంటారు! ఈ పాత ప్రపంచం ఇంకా ఎంత సమయం ఉంటుందో కూడా వారికి తెలియదు. ఇప్పుడు పిల్లలైన మీరు మేల్కొన్నారు, ఇతరులను కూడా మేల్కొల్పుతారు. తండ్రి ఆత్మలనే మేల్కొల్పుతారు, స్వయాన్ని ఆత్మగా భావించమని మాటిమాటికి చెప్తారు, శరీరమని భావిస్తే నిద్రిస్తున్నారని అర్థం. స్వయాన్ని ఆత్మగా భావించండి, తండ్రిని స్మృతి చేయండి. ఆత్మ పతితంగా ఉంటే శరీరం కూడా పతితమైనదే లభిస్తుంది. ఆత్మ పావనంగా ఉంటే శరీరం కూడా పావనమైనదే లభిస్తుంది.

మీరే ఈ దేవీ దేవతా వంశము వారిగా ఉండేవారని, మళ్ళీ మీరే అవుతారని తండ్రి అర్థం చేయిస్తారు. ఎంత సహజంగా ఉంది! ఇటువంటి అనంతమైన తండ్రిని మనము

ఎందుకు స్మృతి చేయము! ఉదయమే లేచి తండ్రిని స్మృతి చేయండి - బాబా! మీదెంత అద్భుతము, మీరు మమ్ములను ఎంత ఉన్నతమైన దేవీ దేవతలుగా చేసి తర్వాత నిర్వాణ ధామంలో కూర్చుండిపోతారు! ఇంత ఉన్నతంగా మరెవ్వరూ చేయలేరు. మీరు ఎంత సహజంగా తెలిపిస్తారు! బాబా తెలిపిస్తున్నారు - ఎంత సమయం దొరికినా, పనిపాటలు చేసుకుంటూ కూడా తండ్రిని స్మృతి చేయగలరు. స్మృతియే మీ నావను తీరానికి చేరుస్తుంది అనగా కలియుగం నుండి ఆవలి తీరానికి, శివాలయంలోకి తీసుకెళ్తుంది. శివాలయాన్ని కూడా గుర్తు చేసుకోవాలి, శివబాబా స్థాపన చేసిన స్వర్గం - కనుక రెండూ గుర్తొస్తాయి. శివబాబాను స్మృతి చేయడం ద్వారా మనము స్వర్గానికి యజమానులుగా అవుతాము. ఈ చదువు కొత్త ప్రపంచము కొరకే. తండ్రి కూడా కొత్త ప్రపంచాన్ని స్థాపన చేసేందుకే వస్తారు. తండ్రి వచ్చి తప్పకుండా ఏదో ఒక కర్తవ్యాన్ని చేస్తారు కదా! నేను డ్రామా ప్లాన్ అనుసారము పాత్రను అభినయిస్తున్నానని మీరు చూస్తున్నారు. పిల్లలైన



మీకు 5 వేల సంవత్సరాల క్రితపు స్మృతి యాత్ర మరియు ఆది-మధ్య-అంత్యముల రహస్యాన్ని తెలిపిస్తాను. ప్రతి 5 వేల సంవత్సరాల తర్వాత తండ్రి మా సన్ముఖంలో వస్తారని మీకు తెలుసు. ఆత్మయే మాట్లాడుతుంది, శరీరం మాట్లాడదు. తండ్రి పిల్లలకు శిక్షణనిస్తారు - ఆత్మయే పవిత్రంగా అవ్వాలి. ఆత్మ ఒక్కసారే పవిత్రంగా అవ్వాల్సి ఉంటుంది. తండ్రి చెప్తున్నారు - నేను అనేకసార్లు మిమ్ములను చదివించాను, మళ్ళీ కూడా చదివిస్తాను. ఇలా ఏ సన్యాసులు మొదలైనవారు చెప్పలేరు. తండ్రి మాత్రమే చెప్తారు - పిల్లలూ, నేను డ్రామా ప్లాన్ అనుసారము చదివించేందుకు వచ్చాను. మళ్ళీ 5 వేల సంవత్సరాల తర్వాత వచ్చి ఇలాగే చదివిస్తాను. ఎలాగైతే కల్పక్రితం మిమ్ములను చదివించి రాజధాని స్థాపన చేశానో, అనేకసార్లు మిమ్ములను చదివించి రాజ్య స్థాపన చేశాను. తండ్రి ఎంత అద్భుతమైన విషయాలు అర్థం చేయిస్తారు! శ్రీమతం ఎంత శ్రేష్ఠమైనది! శ్రీమతం ద్వారానే మనము

విశ్వానికియజమానులుగా అవుతాము. చాలా చాలా గొప్ప పదవి. ఎవరికైనా పెద్ద లాటరి లభిస్తే వారి తల చెడిపోతుంది. కొందరు నడుస్తూ నడుస్తూ మేము చదవలేము, మేము విశ్వానికి చక్రవర్తి పదవి ఎలా తీసుకుంటామని నిరాశ చెందుతారు. పిల్లలైన మీకు చాలా సంతోషముండాలి. అతీంద్రియ సుఖము మరియు సంతోషపు సంగతులు నా పిల్లలను అడగండి అని బాబా చెప్తారు. మీరు అందరికి సంతోషపు విషయాలు వినిపించేందుకు వెళ్తారు. మీరే విశ్వానికి యజమానులుగా ఉండేవారు, మళ్లీ 84 జన్మలు అనుభవించి బానిసలుగా అయ్యారు. నేను బానిసను, నేను మీ బానిసను అంటూ పాడ్తారు కూడా. తమను తాము నీచులమని అనడం, తుచ్ఛులుగా అయి నడవడం మంచిదని భావిస్తారు. చూడండి, తండ్రి ఎవరో వారిని గురించి ఎవ్వరికీ తెలియదు. వారిని కేవలం మీరే తెలుసుకున్నారు. తండ్రి వచ్చి అందరినీ పిల్లలూ! పిల్లలూ! అని అంటూ ఎలా అర్థం చేయిస్తారు! ఇది ఆత్మ మరియు పరమాత్మల మిలనము. వారి నుండి మనకు స్వర్గం యొక్క చక్రవర్తి పదవి లభిస్తుంది. అంతేకాని గంగా స్నానముమొదలైనవి చేయడం ద్వారా స్వర్గ రాజ్య పదవి లభించదు. గంగా స్నానమైతే చాలాసార్లు చేశారు. నీరు సాగరం నుండి వస్తుంది. కాని ఈ వర్షం కురవడాన్ని ప్రాకృతికమని అంటారు. ఈ సమయంలో తండ్రి మీకు అన్నీ అర్థం చేయిస్తారు. ధారణ కూడా ఆత్మయే చేస్తుంది, శరీరం కాదు. బాబా మనలను ఎలా ఉన్నవారిని ఎలా చేశారని మీరు ఫీల్ అవుతారు. ఇప్పుడు తండ్రి చెప్తున్నారు - పిల్లలూ! మీపై దయ చూపుకోండి. ఎలాంటి అవజ్ఞ చేయకండి. దేహాభిమానులుగా అవ్వకండి. ఊరకే మీ పదవిని తక్కువ చేసుకుంటారు. టీచరు అర్థం చేయిస్తారు కదా! తండ్రి అనంతమైన టీచర్ అని మీకు తెలుసు. ప్రపంచంలో ఎన్ని భాషలున్నాయి. ఏదైనా విషయం ముద్రించాలంటే అన్ని భాషల్లో ముద్రించాలి. ఏదైనా లిటరేచర్(సాహిత్యం) ముద్రించినట్లయితే అందరికీ ఒక్కొక్క కాపీ పంపించండి. ఖర్చు సంగతి కాదు. బాబా భండారం చాలా బాగా నిండుతుంది. ధనం తమ వద్ద ఉంచుకొని ఏం చేస్తారు? ఇంటికైతే తీసుకెళ్లలేరు. ఒకవేళ ఏదైనా ఇంటికి తీసుకెళ్తే పరమాత్మ యజ్ఞంలో దొంగతనం చేసినట్లవుతుంది. ఇటువంటి తప్పుడు బుద్ధి ఎవ్వరికీ ఉండరాదు. పరమాత్మ యజ్ఞంలో దొంగతనమా!! వారి వంటి మహాపాపాత్ములు మరెవ్వరూ ఉండజాలరు. ఎంత అధోగతిపాలు అవుతారు! ఇదంతా డ్రామాలో పాత్ర అని తండ్రి అంటారు. మీరు రాజ్యం చేస్తారు, వారు మీ సేవకులుగా అవుతారు. సేవకులు లేకుండా రాజ్యం ఎలా నడుస్తుంది! కల్పక్రితం కూడా ఇలాగే స్థాపన జరిగింది.

ఇప్పుడు తండ్రి చెప్తున్నారు - తమ కళ్యాణం చేసుకోవాలంటే శ్రీమతమును అనుసరించండి. దైవీగుణాలు ధారణ చేయండి. క్రోధం చేసుకోవడం దైవీ గుణం కాదు, అది ఆసురీ గుణము. ఎవరైనా క్రోధం చేసుకుంటే వారిని శాంతపరచాలి అంతేకాని

బదులు ఇవ్వరాదు. ప్రతి ఒక్కరి నడవడిక ద్వారా అర్థం చేసుకోవచ్చు, అవగుణాలు అందరిలో ఉన్నాయి. ఎవరైనా కోపగించుకున్నప్పుడు వారి ముఖం రాగి వలె అయిపోతుంది. నోటి ద్వారా బాంబులు విసురుతారు. తమను తామే నష్టపర్చుకుంటారు. పదవి భ్రష్టమైపోతుంది. తెలివిగా ఉండాలి. ఏదైనా పాప కర్మచేసినట్లయితే దానిని వ్రాయండి. బాబాకు తెలిపితే క్షమాపణ లభిస్తుంది. భారం తేలికైపోతుంది. జన్మ-జన్మాంతరాలుగా మీరు వికారాలలోకి వెళ్ళారు. ఈ సమయంలో ఏదైనా పాప కర్మ చేస్తే నూరు రెట్లవుతుంది. తండ్రి ముందు పొరపాట్లు చేస్తే నూరు రెట్లు శిక్ష(దండన) పడ్తుంది. తప్పు చేసి చెప్పకపోతే ఇంకా వృద్ధి చెందుతుంది. స్వయానికి నష్టం చేసుకోకండి అని తండ్రి అర్థం చేయిస్తారు. పిల్లల బుద్ధిని బాగు చేసేందుకే తండ్రి వచ్చారు. ఎలాంటి పదవి పొందుతారో తండ్రికి తెలుసు. అది కూడా 21 జన్మల విషయం. సేవాధారి పిల్లల స్వభావము చాలా మధురంగా ఉండాలి. కొందరు బాబా ఈ పొరపాటు జరిగింది అని వెంటనే చెప్తారు. బాబా సంతోషిస్తారు. భగవంతుడు సంతోషించారంటే ఇంకేం కావాలి! తండ్రి, టీచరు, గురువు ముగ్గురూ వారే. లేకపోతే ముగ్గురూ కోపగించుకుంటారు. మంచిది!

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. శ్రీమతమును అనుసరిస్తూ తమ బుద్ధిని శ్రేష్ఠంగా ఉంచుకోవాలి. ఎలాంటి అవజ్ఞనూ (ధిక్కారము) చేయరాదు. క్రోధానికి వశమై నోటి ద్వారా బాంబులు విసరరాదు, మౌనంగా ఉండాలి.

2. మనస్ఫూర్తిగా ఒక్క తండ్రి మహిమయే చెయ్యాలి. ఈ పాత ప్రపంచంతో ఆసక్తి లేదా ప్రేమ ఉంచుకోరాదు. అనంతమైన వైరాగులుగా మరియు నిర్మోహులుగా అవ్వాలి.

వరదానము :- " తమ అవ్యక్త శాంత స్వరూపము ద్వారా వాతావరణాన్ని అవ్యక్తంగా చేసే సాక్షాత్ మూర్తి భవ."

ఎలాగైతే సేవ కొరకు మరియు ఇతర ప్రోగ్రాములు తయారు చేస్తారో, అలా ఉదయం నుండి రాత్రి వరకు స్మృతియాత్రలో ఎలా ఉండాలి, ఎప్పుడు ఉండాలి అనే ప్రోగ్రామ్ కూడా తయారు చేయండి. మధ్య-మధ్యలో 2-3 నిమిషాలు సంకల్పాల ట్రాఫిక్‌ను స్టాప్ చెయ్యండి(ఆపండి), ఎవరైనా వ్యక్త భావంలో ఎక్కువగా కనిపించినప్పుడు వారికి మాటలతో చెప్పకుండా, తమ అవ్యక్త శాంతి రూపాన్ని ఎలా ధారణ చెయ్యాలంటే, వారు కూడా సైగల ద్వారా అర్థం చేసుకోవాలి. తద్వారా

వాతావరణం అవ్యక్తంగా  ఉంటుంది. ఒక ప్రత్యేకత కనిపిస్తుంది అంతేకాక మీరు సాక్షాత్కారం చేయించే సాక్షాత్ మూర్తులుగా అవుతారు.

స్లోగన్ :- " సంపూర్ణ సత్యతయే పవిత్రతకు ఆధారం."

-: ఓంశాంతి :-

**జనవరి నెలలో విశేష తపస్య కోసం పాయింట్లు**

**బ్రహ్మా బాబా యొక్క 18 అడుగులు**

**12. త్యాగము మరియు భాగ్యము - రెండిటిలో నంబర్ వన్ :**

ఎలాగైతే బ్రహ్మా బాబా మొదట్లో స్థాపన కార్యం కోసం సాకార రూపంలో నిమిత్తంగా అయినారో , ఆల్ఫ్ నుండి సందేశం వచ్చినంతనే తన సర్వస్వాన్ని సేవ కోసం సర్వస్వ త్యాగమూర్తునిగా అయ్యారు, త్యాగము మరియు భాగ్యము - రెండిటిలో నంబర్ వన్ గా అయ్యారు. ఇప్పుడు చివరలో కూడా పిల్లలను ఉన్నతంగా చేయడానికి మరియు అవ్యక్తంగా చేయడానికి అవ్యక్త వతనవాసిగా అయ్యారు. అందుకని, త్యాగము మరియు భాగ్యము - రెండిటిలో ఫాలో ఫాదర్ చేస్తూ స్వయం కొరకు  మరియు సేవ కొరకు సంపన్నంగా చేసుకొని బాబా సమానంగా అవ్యక్త వతనవాసిగా అవ్వండి.